క్లుప్తంగా

స్నేహితుడి కుటుంబానికి చేయూత



చిట్యాల : మండలంలోని తిరుమలాపూర్ శివారు రామచంద్రపురం గ్రామానికి చెందిన తాళ్ల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కొమురయ్య కుమారుడితో 2005–06 సంవత్సరంలో చదువుకున్న మిత్రులు చేయూతనిచ్చారు. ఒక్కక్కరూ కొంత పోగు చేసి రూ.20వేలు అందించారు. అందించిన వారిలో చింతల మహేందర్, మురహరి భాను చందర్, పాశీగంటి మహేందర్, గుండ తిరుపతి, పోతుగంటి సురేష్, జెట్టి తిరుపతి, ఉయ్యాల రమేష్, రాయిని శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మల్హర్ : మండలంలోని ఎడ్లపల్లికి చెందిన సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థికసాయం అందజేశారు. కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, నాయకులు యాద గిరిరావు, తాజొద్దీన్, రాజేశ్వర్‌రావు, సుమన్, సమ్మయ్య, సురేష్, మహేందర్, శివ, సారయ్య, తిరుపతి ఉన్నారు.

లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



లాల్ చందు నాయక్



బిల్లా అశోక్ రెడ్డి

భూపాలపల్లి రూరల్ : ది కాకతీయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల నూతన కమిటీ ఎన్నికలు సోమవారం జిల్లా కేంద్రంలో లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా బానోత్ లాల్‌చందు నాయక్, ప్రధాన కార్యదర్శిగా బిల్లా అశోక్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా గండి చిరంజీవి, కోశాధికారిగా బేతు రమేష్, ఉపాధ్యక్షుడిగా సభావత్ వెంకట్రావు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ సభ్యులు నూతన కమిటీని అభినందించారు. అనంతరం నూతన అధ్యక్షుడు లాల్ చందు నాయక్ మాట్లాడుతూ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశారు. అసోసియేషన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఎన్నికల్లో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు మాడ ప్రతాప్‌రెడ్డి, మేనం రాజేందర్, తుమ్మేటి రామ్‌రెడ్డి, కొమ్మెర అశోక్, ఇంచర్ల రాజులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న కారు

మహదేవపూర్: కాళేశ్వరం దేవాలయానికి దర్శనం కోసం వెళ్లి వస్తున్న భూపాలపల్లి గ్రామస్తులు కాళేశ్వరం అడవిలో కోతుల గుంపు అడ్డు రావడంతో కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలయ్యాయి. వెంటనే 108 ద్వారా మాదాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం తరలించి ప్రథమ చికిత్స అనంతరం భూపాలపల్లి ఆస్పత్రికి తరలించినట్లు డాక్టర్లు తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి

చిట్యాల : మండలంలోని చింతకుంట రామయ్యపల్లిలో మడికొండ శ్రీనివాస్‌కు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్‌తో సోమవారం ఉదయం మృతి చెందింది. శ్రీనివాస్ రోజు మాదిరిగా పాడిగేదెను మేతకోసం పంపిస్తున్న నేపథ్యంలో గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎర్త్ వైర్ తాకి షాక్ రావడంతో అటుగా వెళ్తున్న పాడిగేదె మృత్యువాత పడింది. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

వయోవృద్ధుల సంక్షేమంపై అవగాహన

కాటారం: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వయోవృద్ధుల సంక్షేమంపై ఎంపీపీ పంతకాని సమ్మయ్య అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకర్‌నాయక్ తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం కల్పించబడిన చట్టాలు, వారి హక్కులపై ఈ సదస్సుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులకు వివరించనున్నట్లు పేర్కొన్నారు.

మల్హర్ : కొయ్యూరు జెండాను ఆవిష్కరిస్తున్న అక్కల బాపు



మహాముత్తారం: పోలంపల్లిలో జెండా ఎగుర వేస్తున్న రాజేందర్



ఘనంగా మే డే వేడుకలు

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో, మహాముత్తారం, గణపురం, మల్హర్, టేకుమట్ల, రేగొండ, మహదేవపూర్, చిట్యాల, మొగుళ్లపల్లి, కాటారం, మండల కేంద్రాల్లో సోమవారం మే డే వేడుకలను కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాయి. జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో, వార్డుల్లో కార్మిక సంఘాల నేతలు ఎర్రజెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సీపీఐ, సీఐటీయూ, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రేగొండలో జెండావిష్కరించిన నినాదాలు చేస్తున్న నాయకులు



భూపాలపల్లి రూరల్ : నినాదాలు చేస్తూ..



కాటారం : జెండా ఎగరవేస్తున్న నాయకులు



గణపురం : కేటీపీపీలో..



మహదేవపూర్: జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు



చిట్యాల : జెండాలు ఆవిష్కరిస్తున్న కార్మికులు



టేకుమట్ల సీపీఐ ఆధ్వర్యంలో....

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మొగుళ్లపల్లి : వరిపొలాన్ని పరిశీలిస్తున్న గండ్ర



మహాముత్తారం : నేలకొరిగిన వరిపొలం

- గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్ : గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పీసీసీ సభ్యుడు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి మండలంలోని కమలాపూర్, నాగారం గ్రామాల్లో అకాల వర్షాలతో దెబ్బతిన్న వరి పొలాలను, కల్లాల్లో తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. పొలాల్లో వడ్లు రాలిపోయి నేలవాలిన పంటలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనవెంట కాంగ్రెస్ రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, నాయకులు తోట సంతోష్, అంబాల శ్రీని వాస్, అజ్మీరా భిక్షపతి, నరసింహులు, రజనీకాంత్, రమేష్, పవన్, రాకేష్ తదితరులున్నారు.

మొగుళ్లపల్లి : అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వమే అన్ని విధాలా ఆదుకోవాలని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి మండల వ్యాప్తంగా కురిసిన వర్షానికి వరి పొలాలు, మిర్చి పంట, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. రంగాపూర్‌లో వర్షాలతో దెబ్బతిన్న వరి పొలాలను సోమవారం సత్యనారాయణరావు పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి సుదర్శన్ గౌడ్, ముఖ్య నాయకులు తక్కళ్లపల్లి రాజు, ఎండీ. రఫీ, పరశురాములు, ఇంద్రారెడ్డి, మాధవరావు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వం

కాటారం: ఆరుగాలం పండించిన పంట కొనేవారు లేక అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందుతు



మల్హర్: ఎడ్లపల్లిలో నేలవాలిన వరి పంట

న్నప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆరోపించారు. మండలంలోని ధన్వాడ, శంకరాంపల్లిలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అకాల వర్షం రైతులకు తీరని నష్టాన్ని చేకూర్చిందని అన్నారు. కల్లాలో ధాన్యం తడిసి ముద్దవడంతో పాటు కోతకు వచ్చిన వరి నేలకొరిగి రైతులకు కన్నీటిని మిగిల్చిందని పేర్కొన్నారు. ఆయన వెంట మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, కుమ్మరి అశోక్, కుంభం రమేశ్‌రెడ్డి, మహేశ్, శ్రీకాంత్ ఉన్నారు.

పంటల పరిశీలించిన అధికారులు

మల్హర్ : ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా నేలకు వాలిన వరి పంటలను మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్, ఏఈఓలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అకాల వర్షంతో మండలంలోని తాడిచర్ల, కొయ్యూరు, కొండంపేట, వల్లెకుంట, రుద్రారం దబ్బగట్టు గ్రామాల్లోని సుమారు 550 ఎకరాల్లో వరి పంట పాక్షికంగా దెబ్బతిందని తెలిపారు. పంట నేలవాలిన ప్రాంతాల్లో గింజలు రంగు మారకుండా, మొలక రాకుండా ఉండడానికి రైతులు మడుల లోని నీరు తీసేసి, 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని రైతులకు సూచించారు.



నేలవాలిన పంటను పరిశీలిస్తున్న మహేష్



తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న ఎంపీపీ సమ్మయ్య



చిట్యాల: తడిసిన వరిధాన్యం



కాళేశ్వరం: నాగేపల్లిలో నేలమట్టమైన వరి పంట

ఉచిత యోగా తరగతులు

కాటారం: జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆదర్శ హై స్కూల్‌లో నెల రోజుల పాటు బాలబాలికలకు ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మాస్టర్ చంద్రశేఖర్ తెలిపారు. వేసవికాలంలో చిన్నారుల్లోని నైపుణ్యాలను వెలికితీయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు తరగతులు కొనసాగుతాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 94948 06510, 9177449391 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

భరోసా ఇవ్వని ప్రభుత్వమెందుకు..?

టేకుమట్ల: గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతుల పంటలు పూర్తిగా దెబ్బతింటుంటే రైతులకు కనీసం భరోసానివ్వని ప్రభుత్వాలెందుకని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్‌పాణి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలకు నేలవాడంతో తీవ్ర ఆందోళనతో ప్రభుత్వానికి పట్టింపు లేదని మండిపడ్డారు. కనీసం నియోజక వర్గ ప్రజలకు ధైర్యం కల్పించాల్సిన



టేకుమట్ల : పంటను పరిశీలిస్తున్న శ్రీకాంత్‌పాణి

స్థానిక ఎమ్మెల్యే పత్తాలేదని ఆరోపించారు. ఆయన వెంట నాయకులు అల్లం ఓదెలు కొడగాని నవీన్, అచ్చె సంతోష్, యశ్వంత్, రాజు, జంగ మధూకర్, రాజు, రాజేష్, నరేందరరెడ్డి, మహేందర్, నానవేని మదూకర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే

కాటారం: మండలంలోని 8 గ్రామపంచాయతీలు స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేకు ఎంపికైనట్లు ఎంపీడీఓ మాలోత్ శంకర్‌నాయక్ తెలిపారు. కాటారం, ఒడిపిలవంచ, గుమ్మాళ్లపల్లి, ఆదివారంపేట, ధన్వాడ, శంకరాంపల్లి, గంగారం, రేగులగూడెం గ్రామపంచాయతీల్లో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం అధికారులు ఈ నెల 15 వరకు సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఆదివారంపేటలో అధికారులు సర్వే ప్రారంభించారు. జీపీ పరిధిలోని కుటుంబాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నవారు, మరుగుదొడ్లు వాడుతున్నారా లేదా, ఇళ్లలో వాడిన వృథా నీరు ఇంకుడుగుంతల్లోకి మళ్లిస్తున్నారా, ఇంటిలోని తడి పొడి చెత్తను జీపీ ద్వారా సెగ్రిగేషన్‌షెడ్‌కు తరలిస్తున్నారా అని నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ



సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ

పాఠశాలలు, కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలల స్థితిగతులు, తదితర అంశాలపై అధికారుల బృందం సర్వే చేశారు. సర్వే కొనసాగుతున్న తీరును మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఏపీఎం లవకుమార్ పరిశీలించారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

గణపురం : గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో నేరాలు నియంత్రణ చేసుకోవచ్చని చిట్యాల సీఐ వేణుచంద్ అన్నారు. మండలంలోని సీతరాంపురంలో సోమవారం స్థానిక ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 7 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ వేణుచంద్

రావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోలసాని లక్ష్మీనరసింహా రావు, పాల్గొన్నారు.

పంటనష్టంపై అధికారుల సర్వే

మహదేవపూర్ : గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిచేందుకు సర్వేలు చేపట్టినట్లు ఏఓ ప్రభావతి తెలిపారు. మండలంలో కురిసిన అకాల వర్షానికి 11 గ్రామాల్లో 740 ఎకరాలు వరి పంట నేల వాలినట్లు తెలిపారు. 410 మంది రైతులు తమ పంటను కోల్పోయినట్లు ఫీల్డ్ విజిట్‌లో గుర్తించామని తెలిపారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించనున్నట్లు తెలిపారు.



మహదేవపూర్ : సర్వే చేపట్టిన ఏఓ ప్రభావతి

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి

- కొనసాగుతున్న సమ్మె..
- సంఘీభావం తెలిపిన సర్పంచ్‌ల ఫోరం

భూపాలపల్లి రూరల్: కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు కోరారు. ఎంపీడీఓ కార్యాలయం ముందు చేపట్టిన దీక్ష సోమవారం నాటికి నాల్గవ రోజుకు చేరుకుంది. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ అనిల్‌కుమార్‌కు అందించారు. కార్యక్రమంలో సర్పంచి ఫోరమ్ ఉపాధ్యక్షురాలు మార్కశ్వేత, జనరల్ సెక్రటరీ తాటికంటి శంకర్, కోశాధికారి తాళ్లపల్లిస్వామి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, మరియు వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కార్యదర్శుల నిరసన దీక్షకు మద్దతు..

కార్యదర్శులు సమ్మెలో భాగంగా గత నాలుగు రోజులుగా ఎంపీడీఓ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. సోమవారం సత్యనారాయణరావు దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యదర్శులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్, రంజిత్, రజినీకాంత్, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

కాటారం : ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె సోమవారం కొనసాగింది. ఎంపీపీ పంతకాని సమ్మయ్య జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు తెలిపారు. సమ్మెలో జేపీఎస్‌లు బీరెల్లి కరుణాకర్, రజిత, రవి, నాగరాజు, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

గణపురం : గ్రామాల అభివృద్ధిలో నిత్యం కృషి చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని భూపాలపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జేపీఎస్, ఓపీ



భూపాలపల్లి రూరల్ : దీక్షలో పాల్గొన్న సర్పంచ్‌లు

ఎస్‌లు చేస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఆయన వెంట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు విడిదినేని అశోక్, బుద్దారం సర్పంచ్ గండ్ర ఆగంరావు, నాయకులు మామిండ్ల మల్లేష్ పాల్గొన్నారు.

మహాముత్తారం: ఎంపీడీఓ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి నాలుగోరోజు చేరుకుంది. సర్పంచ్‌లు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిట్యాల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో కొనసాగుతున్న ఈ సమ్మెకు మండల సర్పంచ్‌ల ఫోరమ్ ప్లకార్డులు ప్రదర్శించి మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. అంతకుముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కండ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు.

మొగుళ్లపల్లి: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకోగా వారికి మండలంలోని సర్పంచ్‌లు అందరూ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు చదువు అన్నారెడ్డి, బల్గూరి తిరుపతిరావు, మోటె దర్మారావు, బెల్లంకొండ మాధవి, నైనకంటి ప్రభాకర్



రేగొండలో....



మహాముత్తారం : మద్దతు తెలిపిన సర్పంచ్‌లు

రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి మౌనిక, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టేకుమట్ల/రేగొండ: జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వంటా–వార్పు కార్యక్రమాన్ని చేపట్టి కళ్ళకు గంతలు కట్టుని నిరసన తెలిపారు. రేగొండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించారు.

మల్హర్ : తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జూనియర్ (జేపీఎస్) పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న సమ్మెకు సోమవారం సర్పంచ్‌ల ఫోరం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులతో కలసి సర్పంచ్‌లు ప్లకార్డులతో ప్రదర్శించి, మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, జేపీఎస్‌ల మండల అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి కుమాస్వామి, తదితరులు పాల్గోన్నారు.



మొగుళ్లపల్లిలో...



మల్హర్ : సమ్మెలో పాల్గొన్న సర్పంచ్‌లు

భూ సమస్యలు పరిష్కరిస్తాం

టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి, నిజాంపల్లి, గాంధీనగర్ గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి రైతులకు పట్టాలను అందిస్తామని తహసీల్దార్ షరీఫ్‌మొహినొద్దీన్ అన్నారు. సోమవారం గోరికొత్తపల్లిలో గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ 391, 1653, 1652, 821 గల సర్వే నంబర్లలోని 600 ఎకరాల భూమిని కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేసి భూసమస్యలను పరిష్కరిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో సమస్యలు పరిష్కారానికి కృ



రైతులతో మాట్లాడుతున్న షరీఫ్‌మొహినొద్దీన్

షి చేస్తామన్నారు. సర్పంచ్ రజితరాజయ్య, ఎంపీటీసీ హమీద్, ఉపసర్పంచ్ వెంకటేష్, పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మహదేవపూర్ : మండల కేంద్రానికి చెందిన అడుప రాజక్కకు రూ. 28000 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరు కాగా ఎంపీపీ రాణిబాయి రామారావు అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాజక్క ఆర్థికంగా ఆదుకోవాలని



మహదేవపూర్ : సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

భూపాలపల్లి, పెద్దపల్లి జెడ్పీచైర్మన్ల కోరారు. స్పందించిన వారు సీఎం సహాయనిధి ద్వారా రూ. 28000 వేలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, బీఆర్‌ఎస్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కేదారి గీత పాల్గొన్నారు.